RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి78 పేజీలు 04 సోమవారం01 సెప్టెంబర్2025

## కాళేశ్వరం ప్రాజెక్టు కేసు సీబీఐకి అప్పగింత

మన సాక్షి గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పుట్టుకతోనే దొర అని చెప్పుకునే కేసీఆర్ దోపిడి దొంగగా మారి తెలంగాణ సొత్తు లక్ష కోట్లు కొల్లగొడితే ప్రజాస్వామ్య దేశం కనుక నడి బజారులో రాళ్లతో కొట్టి చంపలేదు. ఉరి తీయలేదు. విచారణ చేసి చర్యలు తీసుకునేందుకు అభిప్రాయం కోరాం. దాన్ని మా బలహీనతగా అపహాస్యం చేశారు. భవిష్యత్ తరాలు మమ్మల్ని తప్పుపట్టకుండా ఉండాలని బాధ్యతగా వ్యవహరించాం.



## కాంగ్రెస్‌కు యువకులే అంబాసిడర్లు

మన సాక్షి గొంతుక డెస్క్ దేశంలోని యువత హక్కులను బీజేపీ కొల్లగొడుతోంది. యువత హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోంది. మీరే మా నమ్మకం. యువకులే కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్లు. మీ భవిష్యత్తుతోపాటు దేశం కోసం పోరాడండి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పెద్ద ఉద్యమం జరుగుతోందన్నారు. ప్రతి భారతీయుడి ఓటు హక్కును కాపాడేందుకు.. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని కోరారు.






## వీధి కుక్కల వల్ల పాపులర్ అయ్యా..

మన సాక్షి గొంతుక డెస్క్ వీధి కుక్కల వల్ల తనకు గ్లోబల్ గుర్తింపు దక్కిందంటూ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ విక్రమ్ నాథ్ అన్నారు. మనుషులు-జంతువుల మధ్య తలెత్తే సమస్యలపై తిరువనంతపురంలో జరిగిన కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు.సరదా వ్యాఖ్యలు చేసిన జస్టిస్ విక్రమ్ నాథ్.. 'నన్ను ఇంత పాపులర్ చేసిన వీధికుక్కలకు రుణపడి ఉంటాను. కేవలం మన దేశంలోనే కాదు.. ప్రపంచం అంతా నాకు గుర్తింపె తెచ్చాయి' అన్నారు. న్యాయవ్యవస్థలో చేసిన పనికి తనకు పెద్దగా గుర్తింపు రాలేదని, అలాంటి తనకు గుర్తింపు తెచ్చినందుకు వీధి కుక్కలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని జోకులు పేల్చారు.

## మా దేశం వదిలిపోండి.. ఆస్ట్రేలియాలో నిరసనలు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆస్ట్రేలియాలోని కొంతమంది "ఆస్ట్రేలియా మా ఇల్లు, మా భూమి" అని నినాదాలు చేస్తూ నిరసనలకు పిలుపునిస్తున్నారు. వీరు వలసలను నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి "ఐదేళ్లలో భారత్ నుంచి వచ్చిన వలసదారులు, గత వంద సంవత్సరాల్లో వచ్చిన గ్రీకు, ఇటాలియన్ వలసదారుల కంటే ఎక్కువ" అని ప్రచారం చేస్తున్నారు.ఈ ఉద్యమం ఆస్ట్రేలియాలో ఉంటున్న భారతీయులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారే అవకాశాలు తక్కువగా ఉన్నా, సామాజికంగా ఒంటరితనం, వివక్ష వంటివి పెరగవచ్చు. భారతీయులు వ్యక్తిగతంగా లేదా సామాజికంగా నిరసనకారుల ఆగ్రహానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి.






## హెచ్ ఎం ఎస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన కవిత..

మన సాక్షి గొంతుక డెస్క్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సింగరేణి వర్కర్స్ యూనియన్కుచెందినహెచ్ఎంఎస్(హింద్‌మజ్దూర్‌సభ)అధ్యక్షురాలిగాఎన్నికయ్యారు.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్.. ఆమె పేరును ప్రతిపాదించారు. దీంతో ఏకగ్రీవంగా ఆమె ఎన్నికయ్యారు.

## నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దురాశ.

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు దోచుకునేందుకే ఇలా చేశారు" అని సిఎం రేవంత్ మండిపడ్డారు.మహారాష్ట్రతో జరిగిన చర్చ ప్రాజెక్టు ఎత్తు గురించే అని సిఎం స్పష్టం చేశారు. "ముంపు ప్రాంతం తగ్గుతుందనే ఎత్తు తగ్గించుకోవాలని మహారాష్ట్ర కోరింది. మేడిగడ్డ వద్దే కట్టాలని అప్పటికే కెసిఆర్, హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్నారు. 2005లోనే ప్రాణహిత-చేవెళ్లను తుమ్మిడిహట్టి వద్ద కట్టాలని బిఆర్ఎస్ నేతలు కోరారు. కెసిఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలనే దురాశా కలిగిందా? మేడిగడ్డ వద్దే ప్రాజెక్టు కట్టాలని సిఎం చెప్పారని కమిటీ సభ్యులు చెప్పారు. మీరు నియమించుకున్న ఇంజినీర్లు కూడా మేడిగడ్డ వద్ద కట్టవద్దన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను కావాలనే తొక్కిపెట్టారు. అన్ని అంశాలను చీఫ్ ఇంజినీర్ హరిరామ్ స్పష్టంగా చెప్పారు" అని సిఎం పేర్కొన్నారు.తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చి రూ.లక్ష కోట్లు దోపిడి చేశారని సిఎం అన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టుపై సిడబ్ల్యూసి రాష్ట్రానికి అనేక లేఖలు రాసింది. ప్రతిపాదిత ప్రాజెక్టును మరోసారి చెక్ చేయాలని సిడబ్ల్యూసి చెప్పింది.



# రాహుల్ గాంధీ

# చిత్రపటానికి పాలాభిషేకం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డిముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగవారు మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్ లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడుతుంటే ఆ యాత్రకు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ బాటలో నడుస్తుంది అని వీరిని ఎలా అయినా ఆపాలి అని కుట్ర పన్ని మా నాయకుడు అనని మాటలను అన్నాడు అంటూ సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పెడుతూ వాట్సప్ యూనివర్సిటీ బ్యాచ్ శునకానందం పొందుతున్నారు అన్నారుఈ బిజెపి నాయకులు ఇప్పటికైనా మారాలి బుద్ధి తెచ్చుకోవాలి దేశం యొక్క అభివృద్ధి గురించి ఆలోచించాలి కానీ వీళ్లు ఓట్ల చోరీతో ఎలా గెలవాలనే ఆలోచన తప్ప మతాల మధ్య ఎలా చిచ్చు పెట్టాలి అని ఆలోచన తప్ప ఇంకేం లేదు వీళ్ళకు అని మండిపడ్డారుఈ బీజేపీ బీఆర్ఎస్ బంధం మొన్నటికి మొన్న వరదల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడే క్రమంలో యావత్ జిల్లా యంత్రాంగం కేకే మహేందర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనిచేసినారు , కానీ ఎవరిని అభినందించలేదు బండి సంజయ్ కేటీఆర్ మాత్రం కలుసుకొని అభినందించుకున్నారు, మీ చీకటి ఒప్పందాలు బయటపడ్డాయి అన్నారు అలాగే రాష్ట్రంలో యూరియా కొరత ఉంది అంటూ కేటీఆర్ చేస్తున్న నినాదాలు చూసి చిన్న పిల్లవాడు కూడా నవ్వుకుంటున్నాడు ఎందుకంటే యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంది లెక్కలతో సహా మా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన కూడా కేటీఆర్ కు ఇంగిత జ్ఞానం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడడం నిజంగా సిగ్గుచేటు అన్నారుతలకాయ లేని కేటీఆర్ మాటలు పట్టుకోకండి రైతులారా రానున్న రెండు మూడు రోజుల్లో రాష్ట్రానికి యూరియా వస్తుంది అలాగే మన మండలానికి ఐదు లోడ్ ల యూరియా రాబోతుంది ఎవ్వరు అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తున్నాం అలాగే కేంద్రం నుండి మనకు రావాల్సిన యూరియా కోటాను కూడా రప్పిస్తున్నాం అన్నారురైతన్నలు మీరు కూడా ఆలోచించండి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేవలం వ్యవసాయంపైనే లక్ష కోట్ల వరకు ఖర్చుపెట్టిన ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా కావచ్చు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణాలు మాఫీ కావచ్చు మరియు ఇతర సబ్సిడీ ల ద్వారా వ్యవసాయ పనిముట్లు కావచ్చు రైతు బీమా కావచ్చు ప్రతిదీ మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తూ రైతులను కడుపులో పెట్టి చూసుకుంటుంది అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు జిల్లా నాయకులు విద్యార్థి విభాగం యూత్ విభాగం మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మహేశ్వరం గడ్డపై సేవాదళ్

## జెండా ఆవిష్కరణ

టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చెల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సేవాదళ్ జెండా ఆవిష్కరణ

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సేవా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నరసింహారెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం పిసిసి సభ్యులు సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సేవాదళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు చెంపంగి మల్లేష్ తోపాటు సుధాకర్ అశోక్ అంజయ్య కాకి ఈశ్వర్ రాజు నాయక్ గొల్లూరు రాజు సోషల్ మీడియా మహేశ్వరం ఎర్ర నవీన్ కుమార్ దయాకర్ లాజర్ సుభాష్ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు




## రక్షణ త్రైపాక్షిక సమావేశాలకు ముఖ్య అతిథులుగా

## డిజిఎంఎస్ ఉన్నతాధికారులు

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని/ రామగుండం కార్పొరేషన్ ఏరియానాడు సింగరేణి సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్(, ఐ ఆర్ ఎస్) గారు, రక్షణ త్రైపాక్షిక సమావేశాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డి జి ఎం ఎస్) ఉజ్వల్ థ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ టి.ఆర్. కన్నన్ గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.తరువాత గోదావరిఖని గెస్ట్ హౌస్ ప్రాంగణంలో డిజిఎంఎస్ డైరెక్టర్ జనరల్ ఉజ్వల్ థ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైండ్ సేఫ్టీ టి.ఆర్ కన్నన్, సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఏరియా జీఎంలు, (డి జి ఎం )ఫారెస్ట్రీ బానోత్ కర్ణ గుర్తింపు సింగరేణి సంఘం ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ధన్యవాదాలు

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి లో సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున. మేడిపల్లి రైతు వేదిక ప్రక్కన డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిచిన నుండి ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రామగుండం నియోజకవర్గంను సుందరవదనంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని ఆలోచన చేసి ఎమ్మెల్యే సింగరేణి అధికారులతో మాట్లాడి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేశారని మేడిపల్లి యువత ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క ఓపెన్ జిమ్ ను ఉపయోగించుకొవలని మల్లేష్ చూసిచ్చారు ప్రతి రోజు వ్యాయామం చేయడం వలన శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతంగా ఉత్సాహంగా ఉంటామని మల్లేష్ తెలిపారు మా మేడిపల్లి గ్రామానికి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరియు సింగరేణి అధికారులకు




## బీసీల యుద్ధభేరి లో పాల్గొన్న

**తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. జి విజయ్ కుమార్..**

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 31 హైదరాబాద్ బీసీ యుద్ధభేరిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు.రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ స్పీకర్ మధుసూదనా చారి సిపిఎం జాతీయ అధ్యక్షుడు.నారాయణ పాల్గొన్నారు.హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షుడు గుంజ కృష్ణ తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ నందగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ గర్జన సభలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి..దేశవ్యాప్తంగా బీసీ విద్యార్థులకు రియ బర్మెంట్ కల్పించాలి..పార్లమెంట్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి..కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చేయాలి..కేంద్రంలో జనగణలో కులగనగా చేపట్టాలి..బీసీ ఉద్యోగుల ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బీసీ సంఘాలు భారీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర

## కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన ఇబ్రాం శేఖర్ ను టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. సీనియర్ జర్నలిస్టులు వై యాదగిరి మరియు మహేష్ గౌడ్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా... మహేశ్వరం నియోజకవర్గం నుంచి బాలాపూర్ మండల నివాసి శేఖర్ ని... మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## 56డివిజన్ వర్షాలు కొట్టడం వల్ల డ్రైనేజీ మోరీలు మట్టి

## చెత్త చెదారం నిండిపోయినయ్



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు స్థానిక కొత్త 56వ డివిజన్ తాజా మాజీ మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు డివిజన్ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టాంఅధ్యక్షుడు ఎండి గులాం ముస్తఫా ఆధ్వర్యంలో డివిజన్ నుండి పెద్ద కాలువలో గత మూడు రోజుల్లో నుండి భారీగా కొట్టిన వర్షాల కారణంగా కాల్వలోకి మట్టి కొట్టుకు రావడం కాలువ లోని వ్యర్థాలు నిలువ ఉండడం వలన ఈగలు దోమలతో చుట్టుపక్కల బస్తీ వాసులు అనారోగ్య బారిన పడుతున్న విషయాన్ని గమనించి ఈ విషయాన్ని కార్పొరేషన్ డివిజన్ వాడ్ ఆఫీసర్ అనుముల శ్రీకాంత్ దృష్టికి తీసుకుపోగా డివిజన్ కార్పొరేషన్ సూపర్వైజర్ తిరుపతి సహాయంతో కాలువలోకి బాబు క్యాట్ దింపి కాలువలోని మట్టిని వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా తొలగించడం జరిగింది

## గణేష్ ఉత్సవాల సందర్భంగా

## ప్రత్యేక పూజలు

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



తిరుమలాయపాలెం ఆగస్టు 31 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం గ్రామంలో హరినాధ బాబా సెంటరూ నందు బాబా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయుఆరోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని శ్రీ మహా గణపతినీ ప్రార్థించారు అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన నైవేద్యాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ పొట్ల ప్రవీణ్ సిరి గద్దె ఉపేందర్ కొలిచలం వెంకటేశ్వర్లు బాబా యూత్ కమిటీ సభ్యులు హరినాథ్ గోకినపల్లి పిచ్చయ్య లింగపల్లి వీరన్న కాతానికి కిరణ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బసంత నగర్ నవరాత్రుల వినాయక మండపం

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకుడు

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం ఆదివారం బసంత నగర్ వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి ఈ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని నవరాత్రులు ఎంతో సంతోషకరమని అందరిని కలుపుకొని అన్ని మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం చేయడము ఎంతో గొప్ప కార్యక్రమం ఇటువంటి కార్యక్రమం సేవా కార్యక్రమాలు పాల్గొనడం తమకుకెంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆనందంగా ఉంది అన్నాంకార్యక్రమంలో పాల్గొన్నారు నిర్వహించిన నిర్వాహకులకు మరియు ఇందులో పాల్గొన్న భక్తులకు ఆయన అభినందించాడు

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనడం సరికాదు...



మన సాక్షి గొంతుక / తొర్రూర్ ఆగస్టు 31.తెలంగాణలో ఎస్టీ జాబితా నుండి లంబాడి. బంజారా. సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎస్టీ కులాల మీద కుట్రలు మానుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత లంబాడి. సుగాలి. బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, అనడం సరి కాదని వారు తెలిపారు.రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని వారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని ఇట్టి విషయంపై అవగాహన లేని నాయకులు సోయం బాబురావు తెల్లం వెంకటరావు అని వారు పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటికీ నుంచి అదేవిధంగా రాజ్యాంగం అమల వచ్చిన 1950లో నుంచి ఆదివాసులు ఎస్టీ జాబితాలో కొనసాగుతూ మరి ఆనాడు దాదాపు 20 సంవత్సరాలు తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారు లంబాడీల వల్ల హక్కులు కోల్పోయాం అని చెప్పడం వారి దివాళి కోరుతనానికి నిదర్శనం అని బాలు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కుట్రాలను కొంతమంది స్వార్థపరులు కుట్ర పన్నుతున్నారని అటువంటి వారిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో లంబాడి బంజారా లు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని లంబాడీల తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



## బాలాజీ నగర్ 3వ వార్డులో అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్: పట్టణంలోని బాలాజీ నగర్ 3వ వార్డులో బాలాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలో బాగంగా ప్రతి సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



## వైభవంగా కుంకుమార్చన పూజా కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణంలోని స్థానిక బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు.భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రతి రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఆదివారం 5 వ రోజు మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వినాయకుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



## జనగాం డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగ విరమణ

ఆగస్టు 31 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)జనగామ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన కొమరయ్యకు సన్మానం,ఆత్మకూరు మండల తాసిల్దారుగా 2013 నుంచి 16 వరకు విధులు నిర్వహించి మంచి అధికారిగా గుర్తింపు పొందిన దేవరాయ కొమరయ్య పదోన్నతిపై జనగామ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించారు,ఆదివారం హైదరాబాదు విజయ ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సన్మాన ఆత్మీయ సభ జరిగింది,ఉద్యోగ విరమణ పొందిన కొమరయ్యను,ఆలేరు మండలం తాసిల్దార్,విఆంజనేయులు,అర్వపల్లి మండలం డిప్యూటీ తాసిల్దార్, చిప్పలపల్లి యాదగిరి,ఆత్మకూర్ సీనియర్ జర్నలిస్టులు,రేగోటి పాండురంగం,ఎలిమినేటి నగేష్,ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ వనం రమేష్ పాల్గొని ఘనంగా సన్మానించారు,

## పలు మండపాలను దర్శించిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరంఆగష్టు 31:) మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పలు మండపాలను దర్శించి, భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అదేవిధంగా దాసరి నారాయణ కాలనీలో గంగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి తిరుమల హిల్స్,శేషాద్రి నగర్ కాలనీ,శ్రీ హిల్స్ కాలనీ,తిరుమల కాలనీ,గౌతమి నగర్ కాలనీ,బడంగ్పేట్లోని శిరిడీ ఎంక్లేవ్ వెల్ఫేర్ కాలనీ మండపాలలో భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్,మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాండు గౌడ్,గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కవిత బాల్ రెడ్డి,ముద్ద పవన్,సంతోష్,శేఖర్ రెడ్డి,మురళీధర్,సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: ఋతుక్రమం మారినపుడు సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ లయన్స్ క్లబ్ జనగామ కింగ్స్ అధ్యక్షుడు లయన్ డారంజిత్ కుమార్ అన్నారు.కింగ్స్ క్లబ్,మిలీనియం క్లబ్ సంయుక్తంగా ఆదివారం స్థానిక వీవర్స్ కాలనీలో ఆంజనేయ స్వామి గుడి వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో వివిధ విభాగాలకు సంబంధించిన డాక్టర్లు కే.రంజిత్ కుమార్,డాక్టర్ ఏవిజ్ఞ శ్రీ,డాక్టర్ ప్రీతి దయాల్, డాక్టర్ నిశాంత్,డాక్టర్ స్వప్న మూర్తి,డాక్టర్ లింగమూర్తి,డాక్టర్ కనకరాజు, డాక్టర్ నవీన్,డాక్టర్ శివకుమార్ పాల్గొని సుమారుగా 450 మంది అవసరార్థులకు వైద్య సేవలందించారు.పరీక్షలు నిర్వహించి సూచనలతో పాటు అవసరార్థులకు తగినన్ని మందులు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్లను మరియు క్లబ్బు సభ్యులను అభినందించారు.మిలీనియం క్లబ్ అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి తొలుత స్వాగతం పలికారు.శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను అభినందిస్తూ కోఆర్డినేటర్ శ్రీరామ్ శ్రీనివాస్,జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు డాక్టర్ల బృందం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్లు ఏనుగు నర్సిరెడ్డి,శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి వెంకట ప్రసాద్, సభ్యులు యాట వెంకటేశ్వర్లు,వెర్రి వేణుగోపాల్ రెడ్డి,బొంతపల్లి నాగరాజు, పూర్ణచందర్,బిట్ల నాగేంద్రబాబు,కొండ కిరణ్, బత్తిని కిషోర్,ఎనగందుల వెంకటేష్,కొండ శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ,పిట్టల సురేష్ వెంకటేష్,పాశికంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. కేఎల్ఆర్ మాట్లాడుతూ...సేవకుడే నాయకుడు అన్న సిద్ధాంతాన్నిఆచరించి చూపే జనసేనాని కిచ్చెన్న...ఎంత బిజీగా ఉన్నా... పేద ప్రజలు తన వద్దకు వచ్చారంటే ముందుగా సమస్యలు తెలుసుకునే గుణం. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.సందర్భంగా సరూర్ నగర్ భగత్ సింగ్ నగర్ లో ఏకదంతుడికి పూజ చేసిన అనంతరం... మహేశ్వరి అనే మహిళకు సీఎంర్ఫ్ రూ.60వేల చెక్కును అందజేశారు.చెక్కుల కోసం కార్యాలయం చుట్టూ తిప్పించుకునే బిఆర్ఎస్ పాలన కంటే... ప్రజాపాలనలో ప్రజల వద్దకే సీఎం రిలీఫ్ చెక్కులు తీసుకొచ్చిన కేఎల్ఆర్ కు ధన్యవాదలు తెలిపారు భగత్ సింగ్ నగర్ వాసులు.అంతకు ముందు మహేశ్వరం పట్టణంలో ఇళ్లు లేవని గతంలో చెప్పిన పేద మహిళలు... కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన విషయాన్ని తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మంజూరు కాని వారికి త్వరలోనే ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గూడు (ఇందిరమ్మ ఇళ్లు), కడుపునిండా అన్నం (సన్నబియ్యం) పేదలకు అందించటమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్య లక్ష్యమన్నారు కేఎల్ఆర్.



## సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పోరాడుతాం - శ్రీరాములు అందెల

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని ఈరోజు గ్రామస్తులు అందరూ కలిసి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరాములు తో మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మహిళలందరూ కాలినడకన మల్లాపూర్ గ్రామానికి చేరుకుని బస్సు ఎక్కుతున్నామని తెలిపారు. సరైన బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వంతో పోరాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూర్ (ఎం)మండల కేంద్ర నివాసి అయిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి నర్సింహ,తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సింహ కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు వాట్సాప్ గ్రూపుల ద్వారా సేకరించిన విరాళాల రూపంలో మొత్తం 40,000/- రూపాయలు నర్సింహ కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, జిల్లాల శేఖర్ రెడ్డి,నోముల వెంకట్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,బిసి సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్,పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళి,ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు లోడి మహేష్,రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి,పైల్ల దామోదర్ రెడ్డి,జన్నాయికోడె యుగంధర్, రంగ స్వామి,ఉగ్గె నరేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు,

## గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 31మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ లింగేశ్వర యూత్,ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిథిగా, చేగుంట ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో, గ్రామ ప్రజల, సుఖ సంతోషాలతో ఆయుఆరోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని, శ్రీ మహా గణపతినీ ప్రార్థించారు, అనంతరం అయిత పరంజ్యోతి, చేతుల మీదుగా అన్నదాన నైవేద్యాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో, అయిత పరంజ్యోతి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ, మాసుల శ్రీనివాస్ , తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సంగ్రగు శ్రీకాంత్, దుబ్బాక కాన్సెన్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంకన్న గారి సాయికుమార్ గౌడ్, నార్సింగ్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ , టిఆర్ఎస్ నాయకులు డిష్ రాజు, సోమ సురేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు,స్వర్గం సిద్ధిరాములు , శ్రీ లింగేశ్వర యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## గణనాధులను దర్శించుకున్న పారిజాత నర్సింహారెడ్డి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడ 4, 5వ డివిజన్, 24, 26వ డివిజన్ కి చెందిన పలు కాలనిలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏఐసీసీ విచార్ విభాగ్ లో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యుల, నాయకులు, కాలని కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం - పెన్షన్ లేక టెన్షన్:

### ఉపాధ్యాయురాలు వాణి సక్కుబాయి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ప్రభుత్వ ఉద్యోగం అంటేనే భద్రత, భరోసా.. ఆ ఉద్యోగి మాత్రమే కాదు, అతని కుటుంబం కూడా జీవితాంతం ఆర్థిక, సామాజిక రక్షణతో సుఖంగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. "పెన్షన్ లేని టెన్షన్ జీవితం" నేటి ప్రభుత్వ ఉద్యోగి ఎదుర్కొంటున్న నిజం.ఇప్పుడెవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను అని అంటే వెంటనే సహజంగా వచ్చే ప్రశ్న "నీకు పెన్షన్ ఉందా?" అన్నదే... దీనికి కారణం 2004 సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి వచ్చిన కొత్త పెన్షన్ పద్ధతి %-%సహకార విధానం.కొత్త పెన్షన్ పద్ధతి2004 తర్వాత నియమించబడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ ఈ విధానంలోకి వస్తారు. ఇందులో ప్రతి నెలా ఉద్యోగి తన మూలవేతనం, జీవన వ్యయ భత్యం (డిఏ)లో పది శాతం కోతపెట్టి జాతీయ పెన్షన్ నిధిలో జమ చేస్తారు. ఉద్యోగ విరమణ సమయంలో ఆ మొత్తంలో సగం ఉద్యోగికి ఇస్తారు. మిగిలిన మొత్తాన్ని వాటాల మార్కెట్లో పెట్టుబడి పెట్టి, దాని లాభాల ఆధారంగా నెలనెలా పెన్షన్ ఇస్తారు. అంటే పెన్షన్ మొత్తం వాటాల మార్కెట్ లాభనష్టాలపై ఆధారపడి ఉంటుంది. కచ్చితంగా ఎంత వస్తుందో ముందే చెప్పలేని పరిస్థితి. అదే పాత పెన్షన్ విధానంలో ఉండే పదవీ విరమణ మొత్తం (గ్రాట్యుటీ), సెలవు నగదు చెల్లింపు వంటి ప్రయోజనాలు ఈ కొత్త విధానంలో లేవు.కుటుంబ పెన్షన్ పలువురు ఉద్యమాల తరువాత తెలంగాణ ప్రభుత్వం 2021 జూన్ 11న జారీ చేసిన జీవో నంబరు 58 ప్రకారం, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అలాగే వైద్య కారణాల వలన సేవ చేయలేని ఉద్యోగులకు కుటుంబ పెన్షన్ సదుపాయం కల్పించింది. అంతకు ముందు ఈ సౌకర్యం కొత్త పెన్షన్ పద్ధతిలో లేదు.ఉద్యమాలు ఇప్పటికే ఇరవై ఏళ్లుగా ఈ కొత్త పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. దేశంలో పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, తమిళనాడు, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం కొనసాగుతోంది. మరికొన్ని రాష్ట్రాలు కొత్త విధానాన్ని రద్దు చేసే దిశగా కమిటీలు ఏర్పాటు చేశాయి. మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా కొత్త విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తాంమని ప్రకటించింది. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆత్మగౌరవ సభలు, నిరసనల ద్వారా మరోసారి గుర్తు చేస్తున్నారు.

## అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారప్రజలందరూదైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తుంటారు. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న



రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదానం చేశారు. గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నదాన కార్యక్రమం పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డికి శాలుతో కాలనీ వాసులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకో వడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీ తంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం,షాహిద్, భూపతి రామకృష్ణ,పెరుమల్ల విక్రమ్, వంశీ,శెట్టిమళ్ళ శ్రీకాంత్,శ్రీనాథ్,పంబాల మధుకర్,శివాజీ,తెలగమళ్ళ రాజేందర్,ప్రశాంత్, కర్ణాకర్,శివ,అఖిల్(మిట్టు), గుండె మధు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు...

ఒక్కరోజు 3 లక్షల మంది దర్శనం...మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 31 హైదరాబాద్ ఖైరతాబాద్ విశ్వశాంతి మహా శక్తి గణపతినీ దర్శించుకోవడానికి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. ఆదివారం ఒక్కరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథుడి దర్శనానికి వచ్చారని ఉత్సవ కమిటీ తెలిపింది. భక్తులు పెద్ద సంఖ్యలో వస్తూ ఉండడంతో వారిని అదుపు చేయడం పోలీసులకు ఉత్సవ కమిటీ సభ్యులకు కష్టతరంగా మారింది. శనివారం కూడా గణేష్ దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. ఇక బాలాపూర్ గణేశుని విషయానికొస్తే ఉదయం నుండి భక్తులు భారీ సంఖ్యలో బారులు తీరారు కిలోమీటర్ మేర నిలబడి స్వామివారి దర్శనం చేసుకున్నారు. దర్శనానికి గంటన్నర సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తుల రాకతో బాలాపూర్ మండప పరిసరాలు జనంతో బిక్కిరిసిపోయాయి. ఇసుకేస్తే రాలనంత జనం రావడంతో కమిటీ సభ్యులకు వారినీ అదుపు చేయడం కష్టతరంగా మారింది. గణపతి బప్పా మోరియా నినాదాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది



## శివాజీ యూత్ గణేష్ మండపంలో ఐదవ రోజు పూజ కార్యక్రమం

పూజా కార్యక్రమంలో అన్నదాన ప్రభు: జగదీష్. ప్రేమ్ లాల్ ( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో ఐదవ రోజు జగదీష్. ప్రేమ్ లాల్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు అలాగే అన్నదన్న కార్యక్రమం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ గణనాధుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నవీన్. ములగాషా సత్తయ్య ముదిరాజ్. సన్నీల శివ ముదిరాజ్. బలచారి. శ్రీకాంత్ ముదిరాజ్. శీను ముదిరాజ్. దూసకంటి ప్రభాకర్. దూసకంటి శీను. నాగేష్. మనీ ముదిరాజ్. గణేష్ ముదిరాజ్. నరేష్ తోట బాయ్ . తేజ ముదిరాజ్. శ్రీకాంత్ ముదిరాజ్. జస్వంత్ ముదిరాజ్. శ్రావణ్. శివాజీ యూత్ భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## కోరిన మొక్కులు తీర్చే దేవుడు గణనాథుడు... మాజీ మంత్రి

సిగిరిపురం గ్రామంలో.. బీపీసీఆర్ ల్యాండ్మార్క్ విల్లాస్ లో.. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి ( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామ పంచాయతీ పరిధిలోని బీపీసీర్ ల్యాండ్ మార్క్ విల్లాస్ లో ఘనంగా నిర్వహించిన గణనాధుని



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డికి వినాయకుని తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన కాలనీ వాసులు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## వెంకట సాయి రెసిడెన్సి లో ఘనంగా గణపతి పూజలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 31 హైదరాబాద్ ఓల్డ్ ఆల్వాల్ సాయిబాబా నగర్ లో గల వెంకట సాయి రెసిడెన్సి లో



ఘనంగా ఐదు రోజులు గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో లడ్డు శాలువా వేలంపాటలో 1,27,000 కు పాటలో పలువురు దక్కించుకున్నారు. వెంకట సాయి రెసిడెన్సి లో అందరూ మూకుమ్మడిగా భక్తిశ్రద్ధలతో ఐదు రోజులు గణపతి పూజలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో రామిరెడ్డి పాణి కిషోర్ శ్రీనివాస్ గౌడ్ దామోదర్ రెడ్డి సత్యనారాయణ శ్రీధర్ బలరాం రాధాకృష్ణ వంశీ నాగరాజు గౌరవ్ హనుమంత్ రెడ్డి శ్రీనివాసరావు రవీందర్ రెడ్డి అంతిరెడ్డి శ్రీకాంత్ మరియు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని నిమజ్జనానికి బ్యాండ్ వాయిద్యాలతో తరలివెళ్లి గణేష్ నిమజ్జనం చేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గాలి కొండలు గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం గ్రామపంచాయతీలో జంగాల కాలనీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేశారు. గాలి కొండలు గౌడ్ , పాల్గొనిఘనంగా ప్రత్యేక



పూజలు నిర్వహించారు,, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన , గాలి కొండలు గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు బొజ్జ గణపయ్యకు ప్రార్థన, గణపతి సంకల్పం కలశపూజ, వినయ అష్టోత్తర శత నామవళి మంత్రాలు చదువుతూ వినాయక వ్రత కథను వివరించారు. వినాయక స్వామి వారికి తీర్థ నైవేద్య ప్రసాదాలు సమర్పించారు ఈ సందర్భంగా గాలి కొండలు గౌడ్ , మాట్లాడుతూ విఘ్నేశ్వరుని విఘ్నాలు తొలగి మమ్ములను చల్లగా దీవించాలని కోరుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని పాడి పంటలు బాగా పండాలని స్వామివారి అనుగ్రహం గుర్రంపోడు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు,ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలేపల్లి మల్లేష్ వోడ్డగొని మల్లేష్ గౌడ్, సంతోష్ మదు మణి, నరేష్, సాయి, లోకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# దావూద్ గుడా తండాలో..
## గణనాధునికి ప్రత్యేక పూజలు

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని దావూద్ కూడా తండలో బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకర్ మాట్లాడుతూ ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖసంతోషాలతో ఎల్లవేళలా ప్రజలంతా ఉండాలని గణపతిని మొట్టమొదటిగా ఆరాధించే దైవంగా ప్రతి ఒక్కరూ ఉంటారు కాబట్టి గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు ఈ యొక్క పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



### రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి
# భీంభరత్ ను హౌస్ అరెస్ట్ చేసిన మొయినాబాద్ పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్ ను మొయినాబాద్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీతా రావుల ఆదేశాల మేరకు ఆదివారం గాంధీభవన్ లో ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లోని పద్మావతి కాలనీలోని ఆమె నివాసంలో ఉన్న జ్యోతి భీం భరత్ ను ఆదివారం మొయినాబాద్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆమె బయటకు రాకుండా ఇంటి చుట్టూ గట్టి బందోబస్తు నిర్వహించారు.






## చేపూరు గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన కుందనపు సత్తయ్య జంగమ్మ

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం చేపూరు గ్రామంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని కుందనపు శ్రీను రేణుక ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు భోజనాన్ని వడ్డించారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, "ప్రజాసేవే మా ధ్యేయం. ప్రతి పండుగ, ప్రతి ఉత్సవం సమాజాన్ని ఒక్కటి చేసే వేడుక. ఇలాంటి సందర్భాల్లో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాగరాజు జంగయ్య వెంకన్న యువకులు తదితరులు పాల్గొన్నారు

# పింఛన్లు పెంచని కాంగ్రెస్ ప్రభుత్వాన్నిగద్దె దించుతాం

పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.......కొమ్ము శేఖర్ మాదిగ (ఎంఎస్ఎఫ్) మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 31 : కోరుట్ల మండల చిన్న మెట్పల్లి గ్రామంలో ఆదివారం బీడీ కార్మికులు వృద్ధులతో సమావేశం నిర్వహించి సెప్టెంబర్ 1న కోరుట్ల పట్నంలోని జిఎస్ గార్డెన్ లో జరుగు వృద్ధుల,వికలాంగుల,వితంతువుల,చేయూత పింఛను దారుల మరియు బీడీ,చేనేత,గీత కార్మికుల,సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ముఖ్య అతిథులుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి కొమ్ము శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ అధికారం చేపట్టి 20నెలలవుతున్నా ఇచ్చిన హామీ అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని ఆయన హెచ్చరించారు.సెప్టెంబర్ 1న కోరుట్ల పట్టణంలో నిర్వహించే పెన్షనర్ల మహాగర్జన సన్నాహక సదస్సుకు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. అలాగే 20నెలల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు తదితర సంక్షేమ పథకాల కోసం మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటం, దాని నేపథ్యాలను పేపర్, ఆడియో క్లిప్పింగ్స్ లతో సభకు వివరించి తన పోరాట పటిమను వివరించారు. విపక్షాల అసమర్థత, అధికార కరపక్షం నిర్లక్ష్యంతో పేదల సమస్యలు గుర్తు రావని,హామీలను పట్టించుకోరని మండి పడ్డారు.ఎమ్మార్పీఎస్ అందరికీ భరోసానిచ్చే బ్రాండ్ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకే బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు. వికలాంగులకు రూ.6000తో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు ఇతర పెన్షన్లన్ని డబుల్ చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వికలాంగులు, పెన్ష నర్లందరూ భారీ సంఖ్యలో కొరట్లకు చేరుకోవాలని కోరారు , ఈ కార్యక్రమంలో, బిడి కార్మికులు,మమత సౌమ్య,రజిత కవిత,సునీత,గంగ, మల్లీశ్వరి,వృద్ధులు దేవయ్య, కాంతయ్య శంకర్,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



### సెప్టెంబర్ 5న మహారాజ్ పేట్ గ్రామానికి రానున్న
# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
సెప్టెంబర్ 5వ తేదీన శంకర్‌పల్లి మండల పరిధిలోని మహారాజ్ పేట్ గ్రామంలో గరుడ యూత్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రానున్నారని అధ్యక్షుడు గడ్డం తరుణ్ బోస్ తెలిపారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. గణేష్ ని పూజకు తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే తెలిపినట్టు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో ముకుందం తదితరులు ఉన్నారు.



# ఘనంగా లడ్డు వేలం కార్యక్రమం..

ఖిల్లా ఘనపూర్ మండల్ ఆగస్టు 31(మనసాక్షి గొంతు క ):వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్ పద్మ శాలి యువ జన సంఘమ్ ఆధ్వర్యంలో వెలసిన గణేష్ లడ్డు వేలం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో పెద్దలద్దు పద్మశాలి యువ జన సంఘమ్ సభ్యులు 14116రూపాయలకు సొంతం చేసుకున్నారు చిన్న లడ్డు రూపాయలు 10.516లకు సాక రాం చంద్రయ్య గారు సొంతం చేసుకున్నారు ఈ కార్యక్రమం లో పద్మ శాలి యువ జన సంఘమ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..



# రేషన్ డీలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్ష పదవికి ఓటింగ్ ద్వారా వై.భానుచందర్ గౌడ్, గెలుపొందారు. అనంతరం ఆయనను నూతన అధ్యక్షుడిగా నియమించారు. ఉపాధ్యక్షుడిగా ఏం సునీత, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అజీమ్, కోశాధికారిగా కే జ్యోతి, గౌరవ అధ్యక్షుడు సిహెచ్ నాగేశ్వరరావు, కార్యదర్శిగా జీ. విజయలక్ష్మి, సలహాదారుడు ఏ రామ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.జంగమ్మ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ కమలాకర్, వెంకట్ రెడ్డి, సురేష్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రేణుక, జ్యోతి, అశోక్, కవిత, శ్రీలత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాశాంతి పార్టీని గెలిపించండి ఏడాదిలో
# లక్ష ఉద్యోగాలు.. కె ఏ పాల్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 31 హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో రానున్న ఉప ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఒక ఏడాదిలోనే నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కె ఏ పాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన యూసఫ్ గూడా డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రంగా విమర్శలు చేశారు. బిజెపి అధికారంలో వచ్చినప్పటినుండి దేశం అల్లకల్లోలం అవుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారంటీల అమలులో విఫలమైందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఊహించని వర్షాలతో తెలంగాణ రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందని రైతులను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో తిరిగితే రైతు కష్టం ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. ఎలాగైనా జూబ్లీహిల్స్ లో ప్రజాశాంతి పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాశాంతి పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### శిక్షణ తరగతుల కార్యక్రమం
# ప్రారంభోత్సవం

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు హాలియా పట్టణంలోని శ్లోక స్కూల్నందు ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి యువత ని ఉద్దేశించి మాట్లాడుతూ అంగవైకల్యం శాపం అనుకోని నిరసించి నిస్సహాయులు గా ఉండకూడదు, నిరంతరం మన స్కిల్స్ ని పెంపొందించుకొని ముందుకు వెళ్ళాలని, అవకాశలు తప్పకుండ దక్కుతాయని... మీకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏ కె ఫౌండేషన్ మరియు విద్యేధన్ ఫౌండేషన్ మీకు అండగా ఉంటుందని తెలియజేశారు.. ఈ సందర్భంగా లిగెస్ట్ స్పీకర్ మరియు విద్యేధన్ ఫౌండేషన్ చైర్మన్ ఫిక్టీవ్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఈదర ప్రసన్న మాట్లాడుతూ ఏ కే ఫౌండేషన్ ద్వారా నిరంతరం యువత కి నిరుపేద వర్గాలకి విద్యార్థులకి గత పదిహేను సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మరియు మమ్ములని కూడ భాగస్వామ్యం చేస్తునందుకు కట్టెబోయిన అనిల్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అదే విధంగా కార్యక్రమం యొక్క ఎజెండా గురించి యువతి యువకులకు వివరించారు.అదే విధంగా విద్యాధన్ ఫౌండేషన్ ద్వారా ఇంటర్న్షిప్ కి సెలక్ట్ అయ్యి మధుప మధు కి మొదటి నెల జీతం అనిల్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఫిక్టీవ్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఈదర ప్రసన్న, అమీర్ ఆలీ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ ఆలీ, దాత్రి ట్రాన్స్పోర్ట్ ఎండీ నైది రవి, పులి శ్రీకాంత్, గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి, శేఖర్ గౌడ్, గంగుల లింగస్వామి యాదవ్, బొమ్మిశెట్టి రామలింగయ్య, అభ్యర్థులు మరియు యువత తదితరులు పాల్గొన్నారు. ఈ ఏ కే ఫౌండేషన్ కి వచ్చినటువంటి ప్రతి అభ్యర్థులకు వచ్చిన ప్రజలకు భోజన వసతి కల్పించారు





# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పట్ల హర్షం వ్యక్తం చేసిన బండ ప్రభాకర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన నిర్ణయం పట్ల తెలంగాణ యువజన కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండ ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ రిజర్వేషన్ అమలు దిశగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,జనగాం జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీలకు వారి వాటా రాజకీయ అవకాశాలు కల్పించాలనే రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణలో నెరవేరుతున్నాయని అన్నారు.